| Published Date: | 21 Sep 2025 | Publication: | Mana Telangana (Telugu) [Hyderabad] |
|---|---|---|---|
| Journalist: | Bureau | Page No: | 13 |
| Circulation: | 25,000 | | |





## మార్కెట్ ఒడిదుడుకుల్లో

# టాటా ఫ్లెక్సీ క్యాప్

### మల్టీ అసెట్ ఫండ్‌లకు హైదరాబాద్‌లో పెరిగిన ఆదరణ

**న్యూఢిల్లీ:** ఇటీవల విదేశీ నిధుల ఔట్‌ఫ్లోలు, క్రూడ్ ధరల మార్పులు, జియో పొలిటికల్ ఉద్రిక్తతలు, అసమాన కార్పొరేట్ ఫలితాల కారణంగా మార్కెట్‌లో తీవ్ర ఒడిదుడుకులు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో డైవర్సిఫికేషన్, ఫ్లెక్సిబిలిటీని కలిపిన పెట్టుబడి వ్యూహాలు ప్రాధాన్యం పొందుతున్నాయి. టాటా అసెట్ మేనేజ్‌మెంట్ ఫండ్ మేనేజర్ సైలేష్ జైన్ ప్రకారం, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌లు పెద్ద, మధ్య, చిన్న కంపెనీల్లో పెట్టుబడులు వేసే అవకాశమిస్తే, మల్టీ అసెట్ ఫండ్‌లు ఈక్విటీ, డెట్, గోల్డ్, కమోడిటీల్లో పెట్టుబడులు వేసి రిస్క్ తగ్గిస్తాయి. 2025లో ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌లలో రూ.46,867 కోట్లు, మల్టీ అసెట్ ఫండ్‌లలో రూ.23,989 కోట్లు ఇన్‌ఫ్లోలు వచ్చాయి. టాటా ఫ్లెక్సీ క్యాప్, మల్టీ అసెట్ ఫండ్‌ల ఎయుఎంలు వరుసగా 12.5%, 27% వృద్ధి సాధించాయి. హైదరాబాద్‌లో టాటా ఫ్లెక్సీ క్యాప్ ఇన్వెస్ట్‌మెంట్‌లు 74% పెరిగాయి.